# మలయాళ సినిమా

రామాటాకీసులో మంచి మలయాళం సినిమా వచ్చిందని తెలిసిన దగ్గరనుంచి సుబ్బారావు తెగ ఉబలాటపడిపోతున్నాడు ఆ సినిమా చూడాలని. కాని, అతడిప్పుడు అలాంటి సినిమాలు చూడక పోవడంతో కొద్దిగా సిగ్గు, ఎవరన్నా చూస్తారేమో నన్న భయం. కాని, చూడాలి. మొత్తం మీద ఒక రోజు బయలుదేరాడు సినిమాకి.

జనాలు చాలామంది వున్నారు. టిక్కెట్టు దొరికేదెలా? అటూ, ఇటూ తిరుగుతుంటే అతడి పాతకాలపు స్నేహితుడొకడు 'అలో, సుబ్బారావ్!' అని పలకరించాడు.

దొరికిపోయిన దొంగలాగా వెకిలిగా నవ్వి, ఖాళీ చేతులు చూపించాడు టిక్కెట్టు లేదని. అతగాడి ఫ్రెండు నే ప్రయత్నిస్తానని క్షణంలో టిక్కెట్టు సంపాదించాడు. సుబ్బారావు చాలా ఆశ్చర్యపోయి ఎలా దొరికాయి టిక్కెట్లు అనడిగాడు. లైన్లో ఒక కుర్రాడుంటె బ్రతిమాలి తీయించాను. అన్నాడా ఫ్రెండు.

'మంచి కుర్రాడే, అడగ్గానే తీసిచ్చాడు. కుర్రా ళ్ళంటే అలా వుండాలయ్యా. మా ఇంట్లో మా కుర్రా డున్నాడు, ఎందుకు? సినిమాకి రారా అంటే 'సినిమాలు నాకు చూడ్డం ఇష్టం వుండదని డబ్బులు తీసుకుని డిబ్బిలో దాచుకుంటాడు. ఆ కుర్రాడ్ని ఇంటర్వెల్‌కు కలవమను. మనతోటి టీ కొట్టేద్దాం అన్నాడు సుబ్బారావు.

అలాగేలే అన్నాడు అతడి ఫ్రెండు.


అందరూ లోపలికి వెడుతుంటే సుబ్బారావు తన స్నేహితునితో సహా పోయి తన సీట్లో కూర్చు న్నాడు. సుబ్బారావు ప్రక్క సీట్లో వున్న కుర్రాడ్ని చూపెడుతూ ఆ అబ్బాయే మనకు టిక్కెట్లు తీసిచ్చింది అనన్నాడు అతడి ఫ్రెండు.

తన ఫ్రెండు చూపించిన కుర్రాడివంక చూసి సుబ్బారావు ఒక్కసారిగా విశ్చేష్టుడైపోయాడు. ఆ కుర్రాడెవ్వడో కాదు, సుబ్బారావు పన్నెండేళ్ళ కొడుకు. అంతమందిలో తన కొడుకుని దండించా లనుకున్నాడు. కాని, ఇందాకే కదా ఆ కుర్రాడికి 'గుడ్ బాయ్' అని సర్టిఫికెట్ ఇచ్చింది. అది జ్ఞాపకం వచ్చి దిక్కుచచ్చిపోయి సిగ్గుపడుతూ, కుర్చీలో కూలబడ్డాడు. ఆ కుర్రాడు మట్టుకు రెప్పవాల్చకుండా, కళ్ళు తిప్పకుండా తెరవంకే చూస్తున్నాడు.

—కృష్ణదాసరి

# తొలి అనుభవం

కె.బి. కృష్ణ



అది శోభనం గది.

గదిలోని మల్లెపూల అలంకరణ, సుగంధాల పరిమళాలు, మిఠాయిల సువాసనలు వీటన్నింటినీ మించి ఆ గదిలో నూతన దంపతులు అతీతమైన రుచిలో వున్నారు. వాళ్ళకు వాస్తవ ప్రపంచంతో సంబంధం లేనట్టుగా వుంది.

శరీరంలో అధికమైన వేడి వున్నప్పుడు పిచ్చెక్కి నట్టుంది. ఆ వేడి నార్మల్‌కి చేరేక ఎంతో హాయిగా వుంటుంది. అలాంటి స్థితికి ఆ నూతన దంపతులు వచ్చారులాగుంది. అతను లేచి సిగరెట్ ముట్టించి దాదాపు సగం సిగరెట్ అయ్యేవరకూ ఒకే ఒక దమ్ము లాగేడు. ఆనందాతిరేకంతో వుండాల్సిన అతని ముఖం చాలా చికాకుగా వుంది.

"ఏయ్ ఇది నీకు మొదటి అనుభవమేనా?"

"——————" అప్పటివరకూ అతని చేష్టలకు బలి అయిపోయిన ఆ అమ్మాయి మారు పల్క లేదు.

"మాట్లాడవేం? ఇది నీకు మొదటి అనుభవ మేనా?"

"అవును."

"అబద్ధం చెప్పద్దు. నాకు ఎంతో మంది స్నేహితులు చెప్పారు, నేను ఎన్నో పుస్తకాలు చది వాను మొదటి అనుభవంలో వున్న మజా. కాని, నువ్వు సెకండ్ హేండ్‌లా కనిపిస్తున్నావ్ నాకు. ఛీ, వెధవ సంత. మా అమ్మ వినలేదు 'బాగా చదువు కున్న పిల్ల' అని మోజుపడింది. ఆ అమ్మాయి అన్నింటికి మౌనంగా వుంది. "ఈ మొదటి అను భవం సంగతేమిటి?" ఆమెకు అర్థం కావడం లేదు. తన మనస్సులో అప్పటివరకూ వున్న మధురమైన ఊహలు సుడిగుండాలై ఆమె కళ్ళల్లోంచి పొంగి వస్తున్నాయి బయటికి. ఏడ్వ సాగింది.

"ఆడ ... లకు ఈ ఏడుపు ఒకటి. నీకు, నాకు రామ్. రామ్. నేను మా ఇంటికి వెళ్ళిపోతున్నాను. పన్నెండు గంటలకు బస్ వుంది. నీ దారి, నా దారి వేరు. నేను మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను. మీవాళ్ళు నన్ను మోసం చేశారు."

ఆ అమ్మాయిలో కదలిక వచ్చింది. అతని కాళ్ళు పట్టుకుంది.

"ఏమండీ, నేను మగాడిని ఇంతవరకూ ఎరగను. ఇప్పుడే వెళ్ళిపోకండి అందరూ ఏమైనా అను కుంటారు. మీరు అన్నట్టుగానే ఉదయం వెళ్ళి పోదురుగాని."

ఏమనుకున్నాడో ఏమో. మంచం మీద పదు

## గడ్డం కింద బెల్లమ్ముక్క

లక్ష్మీపతి సోఫాలో అనీజీగా వాలిపోయి ఆలోచిస్తు న్నాడు. అతని మనసు చాలా విచారంగా వుంది. ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తమ తెలివితేటలతో దాటుకుని, ఒక అంతస్తుకి చేరుకున్నాడు జీవి తంలో. పెద్ద ఇంజనీర్ ఇప్పుడు. సంపాదనకి లోటు లేదు. మేడా, కారూ, టి.వి. వగైరా అన్ని దాబులూ అమిరాయి. భార్య శాలినీ, ఇద్దరు పిల్లలు, తమా నలుగురే ఇంత మేడలో. ఇంకేం కావాలి? అనడిగింది మనసు.

'కావాలి, కావాలి' అన్నాడు లక్ష్మీపతి ఆరా టంతో.

"ఏమిటో నేనెంత చెప్పినా మీ వర్రీ మీరు మానుకోరు" అంది శాలిని భర్తని చూస్తూ.

"ఎంత ప్రాప్తం వుంటే అంతే దక్కుతుంది" అంది మళ్ళీ తనే.

లక్ష్మీపతి కారులో ఆఫీసుకి బైల్దేరుతూ దోవలో తన డ్రయివరు రాజు నడిగాడు. "రాజూ ఈ మధ్య మీకు మళ్ళా అబ్బాయి కలిగేడని చెప్పావ్ గదా?"

రాజు నవ్వి, "అవున్సార్. ఏడు నాలుగో అబ్బాయి సార్. మేం ఆడపిల్ల కోసం సరదా పడ్తే, అంతా మొగోళ్ళే పుట్టేస్తున్నార్సార్ అదేంటో" అన్నాడు.

లక్ష్మీపతి విచారంగా నిట్టూర్చాడు. "మా నాయనమ్మనేది లేవోయ్. చెల్లని దమ్మిడీ అయినా చెంగునుండాలి. చెడ్డవాడయినా కొడుకుండాలి" అని.

## వయసు దాపరికం

"పాపా! నీకు ఎన్నేళ్ళు?" అడిగాడు బస్ కండక్టర్.
"ఆరు సంవత్సరాలు మాత్రమే" చెప్పింది పాప.
"మరి నీకు పదేళ్ళు ఎప్పుడు వస్తాయి?"
"ఈ బస్సు దిగిన వెంటనే..."

—కె. కిరణ్‌కుమార్



కున్నాడు. అతనికి నిద్ర పట్టేసింది.

కాని — ఆ అమ్మాయి హృదయంలో సప్త సముద్రాలు భీకరంగా ఘోషిస్తున్నాయి. తన జీవితం బుగ్గి అయిపోయింది. కాని, ఈ దుర్మార్గుడు తన మీద ఒక ముద్రవేసి వెళ్ళిపోతున్నాడు. దర్జాగా మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడు. ఆడదానికి పెళ్ళి అయినట్టు గుర్తుగా మెళ్ళో మంగళ సూత్రాలు, నల్లపూసలు, కాళ్ళకు మట్టెలు. కాని, మగాడికి అలాంటి గుర్తులేవీ లేవే. ఈ లాభంతో మగాడు ఏ వయసులోనైనా సరే మళ్ళీ పెళ్ళికి సిద్ధం. అదే మగాడికి పెళ్ళి అయినప్పుడు ఏదైనా గుర్తు పెడితే ఎంత బాగుంటుంది? ఎంత చదువుకున్నా ఆడవాళ్ళ బ్రతుకులు ఇలా ఎందుకు అయిపోతున్నాయి?

పంచెకట్టుతో నిద్రపోతున్న అతన్ని మంచానికి పై కండువాతోను, దుప్పటితోను కట్టేసింది. మంచి నిద్రలో వున్నాడు. అందగాడు, తెల్లని ముఖం, గిరజాల జుట్టు - ఆ అందం చూసే మోసపోయింది.

ఆ అమ్మాయి అతను కాల్చే సిగరెట్ తీసుకుంది. నోట్లో పెట్టుకుని వెలిగించుకుంది. లోపలకి పొగ లాగేసరికి దగ్గు వచ్చింది. మేలుకున్నాడు. 'ఏమిటిది' అన్నాడు. నోట్లో గుడ్డ కుక్కింది.

బాగా లోపలకు పొగపీల్చింది. సిగరెట్ ఎర్రగా కాలిచింది. అతని నుదుటి మీద బొట్టులాగా, బుగ్గల మీద, ముక్కు మీద, ఛాతీ మీద, మోచేతులు మీద, ఇంకా ఎక్కడ బాగా కనుపిస్తుందో అక్కడ సిగరెట్‌తో వాతలు పెట్టింది.

''ఇవిగో మిస్టర్, నీకు నాతో పెళ్ళి అయినట్టుగా గుర్తులు పెట్టాను నీ వంటి నిండా. మళ్ళీ పెళ్ళి చేసుకునే ముందు ఈ వాతలు ఏమిటని అడుగుతారు. అప్పుడు ఇలాగ నన్ను పెళ్ళి చేసుకున్నట్టు ''తొలి అనుభవంలా లేద'ని నన్ను వదిలేసినట్టు మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నావని చెప్పు. తెలిసిందా బాస్టర్డ్! నీకు తొలి అనుభవం అంటే తెలుసునా? ఎంత మంది అమ్మాయిలతో తొలి అనుభవం చవిచూశావ్? రాస్కెల్!'' అంటూ పళ్ళు కొరుకుతూ సిగరెట్ అతని కళ్ళ దగ్గరకు తీసుకు వెళ్ళబోయి ఆగిపోయింది.

బయటకు వెళ్ళబోతూ అతని నోట్లో గుడ్డ తీసేసి తలుపు దగ్గరకు వేసి వెళ్ళిపోయిందా అమ్మాయి. ●

---

ఆ వారంలో, స్నేహితుడి పెళ్ళిలో, అతని అల్లుడి కాశీ యాత్ర తంతు జరిపినపుడు, స్నేహితుడి కొడుకు బావగారి గడ్డం కింద బెల్లమ్ముక్క పెట్టి బతిమాలే దృశ్యం చూసి లక్ష్మీపతి మళ్ళీ విచారించాడు. తన కిద్దరు కూతుళ్ళు అమల, విమల. అమల పెళ్ళయితే దాని మొగుడికి గడ్డం కింద బెల్లమ్ముక్క పెట్టడానికి రేపు తనకో కొడుకు లేడనీ చాలా విచారించాడతను.

అమలా, విమలా పెద్దవాళ్ళయ్యారు. అవాళ శాలిని తియ్యటి కబుర్ని భర్త చెవిలో పడేసింది. లక్ష్మీపతి విచారంగా, ''ఏమో! నాకు నమ్మకం లేదు'' అన్నాడు. ఈసారి అబ్బాయే కలిగాడు. లక్ష్మీపతి ఆనందంతో ''గడ్డం కింద బెల్లమ్ముక్క వొచ్చేడు మనింట్లోకి'' అన్నాడు.

అమల పెళ్ళిలో లక్ష్మీపతి కొడుకు విజయ్ పెద్దక్క మొగుడి గడ్డం కింద బెల్లమ్ముక్క పెట్టి బతిమాలే సీనుని చూసి, తండ్రి ఎంతో సంతోషం పొందాడు. పెళ్ళయింది.

''ఇప్పుడు నాకే విచారమూ లేదోయ్'' అన్నాడు లక్ష్మీపతి భార్యతో.

విజయ్‌కి పదేళ్ళొచ్చాయి. సినిమాలు ఎక్కువగా చూస్తాడు. ఆ అబ్బాయి ఇంట్లో వెయ్యి రూపాయిలు తండ్రి పర్సులోంచి కొట్టేసి పారిపోయాడు.

విమల తండ్రితో అంది, ''బావ గడ్డం కింద బెల్లమ్ముక్కా, నాన్న నోట్లో అల్లమ్ముక్కా!''

— శివల జగన్నాధరావ్

## ఔను నిజం

''మీరు జైలు వార్డెన్‌గా వుండే ముప్ఫయి సంవత్సరాలలో ఒక్క ఖైదీ కూడా తప్పించకోలేదట కదా! ఏం చేసేవారేమిటి?''

''రోజూ వారితో మీ భార్యలు ఇంకా బ్రతికే వున్నారని చెప్పేవాడిని అంతే!''

—కె.వి. మధుసూదనరావు, కాకినాడ.

## భర్(భ)క్తి

అక్కని, బావగారిని పండుగకు తీసుకొని రమ్మని తండ్రి చెప్పడంతో అక్క అత్తగారింటికి వచ్చిన రత్నాకర్ రెండు రోజుల తర్వాత అందరం కలిసి వెళ్దామనడంతో వుండక తప్పలేదు. రెండు రోజులు గడిచాయి. ఆ రోజు సాయంత్రమే బయలుదేరబోతున్నారు.

''రత్నా! భోజనానికి రా'' అన్నది రత్నాకర్ వాళ్ల అక్క లత.

''మీ అత్తగారి పూజ అయిందా'' అన్నాడు రత్నాకర్.

''ఆ అయిపోయింది'' అన్నది లత.

''ఎలాగైనా మీ అత్తగారికి చాలా భక్తి. ఉదయమే లేచి స్నానం చేసి విఘ్నేశ్వరుడికి ముందు బెల్లం ముక్క నైవేద్యం పెట్టి రెండు కొబ్బరి కాయలు కొట్టనిదే కాఫీ కూడా త్రాగదు'' అన్నాడు రత్నాకర్.

''అయితే నీవు కూడా అందరి వలె పొరపాటు పడ్డావన్నమాట'' అన్నది లత.

''మరి మీ అత్తగారికి భక్తి లేదంటావా నేను ఒప్పుకోను'' అన్నాడు రత్నాకర్.

''నీవే కాదు. ఎవరూ ఒప్పుకోరు. అయినా అది మీ తప్పు కాదులే. ఇంతకీ అసలు సంగతి ఏమిటంటే ఈమధ్య కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో మా అత్తగారు వేసిన ప్లాను ఇది. మా ఇంట్లో చాలా కొబ్బరి చెట్లు వున్నాయి. కాబట్టి వారంలో కనీసం ఈ కొబ్బరి కాయలతోనే ఏదో ఒక వంట చేయాలి. ఎటూ కొబ్బరికాయలు వాడుతున్నాం కాబట్టి స్నానం చేసి అది దేముడు ముందు కొడుతుంది. దాంతో అటు భక్తురాలనే పేరు, ఇటు భుక్తి. అందులో మన హిందువులకు ఎంతమంది దేవుళ్లు వున్నారో నీకూ తెలుసు. ప్రతిరోజు ఒక దేముడి పేర కొట్టినా ఇంకా చాలామంది మిగులుతారు'' అన్నది లత.

''అదా మీ ఇంట్లో ఒక రోజు కొబ్బరి కూర, ఒక రోజు కొబ్బరి చెట్నీ, మరొక రోజు పులుసులో కొబ్బరి, ఇంకొక రోజు'' అంటున్న రత్నాకర్‌తో ''అంతేకాదు మా మామగారికి ప్రతి రోజూ చారు కాని, పులుసు కాని తప్పనిసరిగా వుండాలి. అది తియటిదిగా వుండాలి. విఘ్నేశ్వరుడి ముందు పెట్టిన బెల్లం ముక్క ఈ చారులో కాని, పులుసులో కాని వేస్తుంది'' అన్నది లత.

''ఆహా ఏమి భ(భు)క్తి'' అన్నాడు రత్నాకర్.

—టి.వి.జి.కృష్ణ